


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 207 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | గురువారం 2 ఏప్రిల్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :207 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | THU 2 APRIL 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం..
## పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
- సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ
- వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన వేడుక
- కల్యాణాన్ని వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా సాగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. వేలాది మంది భక్తులు ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు తరలివచ్చారు. రామనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పండితులు సంప్రదాయబద్ధంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించి, భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో

- మిగతా2లో

## ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం



- కాల్పుల విరమణ కోసం ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అభ్యర్థించారని ట్రంప్ వెల్లడి
- అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని వివరణ
- హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిస్తేనే కాల్పుల విరమణపై పరిశీలన అని షరతు
- షరతులు అంగీకరించకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తామని హెచ్చరిక
- మళ్లీ రాతియుగానికి పంపిస్తాం అంటూ పోస్ట్

- మిగతా2లో



## అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

- అమరావతిపై అసెంబ్లీ తీర్మానం ఒక డ్రామా అన్న జగన్
- రాజధానిపై ప్లాన్-బీ ప్రతిపాదించిన మాజీ సీఎం
- మచిలీపట్నం-విజయవాడ-గుంటూరుతో 'మావిగన్' కారిడార్ సూచన
- సీఎం, మంత్రులు హైదరాబాద్‌కు షటిల్ సర్వీస్ చేస్తున్నారంటూ విమర్శ
- అమరావతి పేరిట లక్షల కోట్ల దోపిడీకి ప్లాన్ చేస్తున్నారని ఆరోపణ

- మిగతా2లో

## ఏపీ ప్రజలకు అభినందనలు..
## కానీ మా సంగతేంటి?

- అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!: పొన్నం ప్రభాకర్
- బిల్లుకు చట్టబద్ధత నేపథ్యంలో ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపిన మంత్రి
- అయితే కేంద్రం తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శ
- ఒక రాష్ట్రానికి చట్టబద్ధత కల్పిస్తూ, మరో రాష్ట్రానికి హామీలు విస్మరించడం సరికాదన్న మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల

- మిగతా2లో

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం

## నేడు రాజ్యసభ ముందుకు బిల్లు

- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత
- పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- చర్చ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ ఎంపీలు
- నేడు రాజ్యసభ ముందుకు రానున్న బిల్లు
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న బిల్లు





**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిం ది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తిం చేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుం ది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరా వతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణ మైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజ ధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబా టి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరా వతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు.లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు నేడు గురు వారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రప తి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీం తో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టప రంగా తెరపడినట్లవుతుంది.



## అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు...

### తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

- ఎల్ఐసీకి రూ.3,750 కోట్ల నష్టం కలిగించారన్న ఆరోపణలు
- రిలయన్స్ కమ్యూనికేషన్స్, అనిల్ అంబానీపై సీబీఐ కేసు నమోదు
- తప్పుడు సమాచారంతో రూ.4,500 కోట్ల ఎన్‌సీడీలు విక్రయించారని ఫిర్యాదు
- ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఆధారంగా ఫిర్యాదు చేసిన ఎల్ఐసీ
- ఇప్పటికే పలు బ్యాంకుల మోసం కేసులను ఎదుర్కొంటున్న ఆర్‌కామ్

- మిగతా2లో

## హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది



- వింజమూరు సభలో వైసీపీని టార్గెట్ చేసిన సీఎం చంద్రబాబు
- కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం
- నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తామని హామీ
- గోదావరి పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘో రంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన 'పేదల సేవలో'

- మిగతా2లో



## ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

- యూరప్‌ను తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందన్న రూబియో
- అణుబాంబు తయారీకి ఇరాన్ అత్యంత సమీపంలో ఉందని వెల్లడి
- ఇరాన్‌పై సైనిక చర్య విజయవంతంగా సాగుతోందన్న అమెరికా
- చర్చలకు సిద్ధమేనని, కానీ షరతులు వర్తిస్తాయని స్పష్టం
- హోర్ముజ్ జలసంధిలో జోక్యం చేసుకోవద్దని ఇరాన్‌కు హెచ్చరిక

- మిగతా2లో

## తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసోంలో పర్యటించిన ప్రధాని మోదీ
- తేయాకు తోటను సందర్శించి మహిళా కార్మికులతో కలిసి ఆకులు కోసిన వైనం
- గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరు
- అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా
- రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని వ్యాఖ్యలు

- మిగతా2లో



## జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

- అమరావతి నిర్మాణ ఖర్చుపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలని ఖండన
- ప్రజాధనం ఒక్క పైసా లేకుండానే అమరావతి నిర్మాణం అని స్పష్టీకరణ
- అమరావతి ఆర్థిక రాజధానిగా రాష్ట్రానికి ఆదాయం తెస్తుందని వెల్లడి
- 2028 ఆగస్టు నాటికి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# అమరావతికి ఓకే.. కానీ, కండీషన్స్ అప్లై

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు గాను ఏపీ పునర్విభజన చట్టానికి సవరణలు చేసేందుకు లోక్ సభ ఆమోదముద్ర వేసింది. అధికార, విపక్షాలు అన్నీ ఈ చట్ట సవరణకు మద్దతు తెలపడంతో మూజువాణి ఓటుతోనే లోక్ సభ ఆమోదముద్ర వేసినట్లైంది. అయితే సభలో ఈ అంశంపై మాట్లాడిన వివిధ పార్టీలు బిల్లుకు మద్దతు చెబుతూనే కొన్ని అభ్యంతరాలు లేవనెత్తడం విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా బిల్లును యథాతథంగా ఆమోదించలేమంటూ వాకౌట్ చేసిన వైసీపీతోపాటు బిల్లును సమర్థించిన కాంగ్రెస్, ఎస్పీ తదితర పార్టీలు కొన్ని కీలకసూచనలు చేశాయి.రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ముందుగా న్యాయం చేయాలని వివిధ పార్టీలు సూచించాయి. ప్రధానంగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు? రైతులకు అభివృద్ధి చేసి ఇస్తామన్న ప్లాట్లు ఎప్పుడిస్తారు? రైతులు ఎలా న్యాయం చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని మొదటి దశ నిర్మాణం పూర్తికాకుండానే అదనపు భూ సమీకరణకు ఎందుకు వెళుతున్నారో స్పష్టం చేయాలని కోరారు.ఇక మిథున్ రెడ్డి తర్వాత సభలో మాట్లాడిన కాంగ్రెస్, సమాజ్ వాది ఎంపీలు సైతం అమరావతి బిల్లును సమర్థిస్తూనే కొన్ని సూచనలు చేశారు. ప్రధానంగా సమాజ్ వాది పార్టీకి చెందిన ఎంపీ ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. రాజధాని అమరావతి బిల్లును తాము సమర్థిస్తున్నామని, అయితే రాజధానిగా విశాఖను ఎంపిక చేస్తే బాగుండేదని ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా తమ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొంటూ రాజధాని రైతులకు తక్షణ న్యాయం చేయాలని సమాజ్ వాది తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ సైతం రాజధానిగా అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎవరూ ఏపీకి అన్యాయం చేయాలని చూసినా తమ పార్టీ అంగీకరించదని తేల్చిచెప్పారు. అయితే రాజధాని రైతులకు న్యాయం చేయడం విస్మరించొద్దని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు రఘురామిరెడ్డి, గడ్డం వంశీకృష్ణ సైతం రాష్ట్ర పునర్విభజన సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని వంశీకృష్ణ కోరగా, ఖమ్మంజిల్లాకు చెందిన గ్రామాలను తిరిగి తెలంగాణకు వదిలేయాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి వ్యాఖ్యానించారు. మొత్తానికి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో అన్నిపార్టీలు ఒకే మాటపై నిలబడినా, రాజధాని రైతుల విషయంలో విపక్షం కొంచెం గట్టిగా మాట్లాడటం ప్రత్యేకంగా నిలిచిందని అంటున్నారు.

# హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.

**హిట్ అండ్ రన్ కంటే దారుణం**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. 2018-19లోనే తమ ప్రభుత్వం రూ.285 కోట్లతో హార్బర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణపట్నం పోర్టును వాణిజ్యపరంగా మార్చినప్పుడు నాటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదని అన్నారు.

కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు మత్స్యకారులకు ఎన్నడూ అన్యాయం చేయరని భరోసా ఇచ్చారు. ఏపీ జలాల్లోకి తమిళనాడు మత్స్యకారులు వచ్చి వేట చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లకు వేదిక నుంచే చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**సంక్షేమ పథకాల వెల్లువ**

ప్రజలపై ఉన్న అభిమానంతోనే తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నెలా రూ.2,750 కోట్లను కేవలం పెన్షన్ల కోసమే వ్యయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, పొరుగున ఉన్న తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్నారని పోల్చి చెప్పారు. 'తల్లికి వందనం' కింద గత ఏడాది అందించిన ఆర్థిక సాయాన్ని మళ్లీ జూన్‌లో ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. 'దీపం 2.0' పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, త్వరలోనే పైపులైన్ల ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చిందని, గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం, దుగరాజపట్నం వంటి పోర్టులు రానున్నాయని తెలిపారు.

ఉదయగిరిలో డ్రోన్లు, మానవ రహిత విమానాల తయారీ పరిశ్రమ రాబోతోందని, పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారిందని అన్నారు. ఇఫ్కో సెజ్ ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

**సుపరిపాలన - చేనేతలకు వరం**

సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ మహాయజ్ఞానికి ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని, ప్రభుత్వ సేవల్లో లోపాలుంటే ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. డిసెంబరు నాటికి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, 11,443 పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇందుకోసం రూ.153 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అనంతరం, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చేనేతలు సీఎంను నూలు దండతో సత్కరించారు.

# తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.

**బహిరంగ సభలో రాహుల్ గాంధీపై విమర్శలు**

అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

# అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన ఆయన, దీనికి ప్రత్యామ్నాయంగా 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' (ఏీూఎ×+ూచీ) అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడారు.

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

జగన్ వివరించిన 'మావిగన్' ప్రణాళిక ప్రకారం, మచిలీపట్నం నుంచి విజయవాడ (70 కి.మీ.), విజయవాడ నుంచి గుంటూరు (40 కి.మీ.) వరకు విస్తరించి ఉన్న 110 కిలోమీటర్ల కారిడార్‌ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 35-40 లక్షల జనాభా నివసిస్తోందని, జాతీయ రహదారి వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అమరావతికి ప్రతిపాదించిన రూ.2 లక్షల కోట్లలో కేవలం 10% నిధులు, అంటే రూ.20,000 కోట్లతో ఈ ప్రాంతంలో రింగ్ రోడ్లు, ఇతర అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేస్తే, ఇది సహజంగానే ఒక మెగాసిటీగా, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన వివరించారు. తన హయాంలో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించామని, దానివల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అవినీతికి ఆస్కారం తక్కువ కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రణాళికను పక్కన పెట్టిందని ఆరోపించారు.

**అమరావతి.. అవినీతి రాజధాని**

అమరావతిని 'అవినీతి రాజధాని'గా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి, బ్యాంకులకు ఇచ్చిన లెక్కల ప్రకారం, అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది రాష్ట్రాన్ని దివాళా తీయించడానికేనని విమర్శించారు. చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ వేగంతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ప్రశ్నించారు.నిర్మాణ వ్యయాల్లో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు నక్షత్రాల సౌకర్యాలతో ఫ్లాట్ నిర్మించడానికి చదరపు అడుగుకు రూ.4,500 ఖర్చయితే, అమరావతిలో రూ.11,000 నుంచి రూ.14,000 వరకు చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, భూమి, జీఎస్టీ మినహాయింపులు ఇస్తున్నా ఇంత భారీ వ్యయం ఎందుకని నిలదీశారు. టవర్ల నిర్మాణం, ఫ్లైఓవర్ల వ్యయాన్ని ఇతర నగరాలతో పోల్చి, భారీ వ్యత్యాసాలను ఎత్తిచూపారు. అమరావతిలో కిలోమీటర్ ఫ్లైఓవర్‌కు రూ.170 కోట్లు చూపిస్తుంటే, తన హయాంలో విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కేవలం రూ.35 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్, తెలంగాణ సచివాలయం కన్నా ఏపీ అసెంబ్లీ, హైకోర్టుల నిర్మాణ వ్యయాలు ఎక్కువగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయని, వారు అమరావతికి కేవలం షటిల్ సర్వీస్ చేస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాలనలో ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారని, రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో అసెంబ్లీలో చంద్రబాబు కొత్త డ్రామా ఆడారని, సభను కేవలం తనను, వైసీపీని దూషించడానికి వాడుకున్నారని విమర్శించారు. అమరావతిపై ఉన్న శ్రద్ధ వల్ల విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలన్నదే తమ విధానమని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాక అమరావతి కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షిస్తామని జగన్ హెచ్చరించారు.

# ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ కొత్త నాయకత్వం తమతో కాల్పుల విరమణ కోరిందని వెల్లడించారు. అయితే, తాము అందుకు అంగీకరించాలంటే కీలకమైన హర్మూజ్ సముద్ర మార్గంపై తమ షరతులకు ఒప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతవరకు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత పాలకుడితో పోల్చితే ఇరాన్ నూతన పాలకుడు (సుప్రీం లీడర్) కొంచెం నయం అనిపిస్తున్నాడు. అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయి. ఇప్పుడతను అమెరికాతో కాల్పుల విరమణ కోరారు!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని స్వేచ్ఛగా, సురక్షితంగా తెరిచి ఉంచినప్పుడు మాత్రమే కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ప్రపంచ ఇంధన రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది కావడంతో కాల్పుల విరమణకు ట్రంప్ ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారు. ఈ షరతులను నెరవేర్చే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత తీవ్రతరం చేస్తామని ట్రంప్ తన పోస్ట్‌లో హెచ్చరించారు. "మాటవినకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తాం లేదా వారు చెప్పినట్లుగా మళ్లీ రాతియుగానికి పంపిస్తాం!" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా విలేకరులతో మాట్లాడుతూ, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు, ఒత్తిడిని కొనసాగించేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణాను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు... తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, ఆయన సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)కి రూ.3,750 కోట్ల మేర నష్టం కలిగించారన్న ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం కేసు నమోదు చేసింది. ఈ కేసులో అనిల్ అంబానీ, ఆర్‌కామ్‌తో పాటు కొందరు గుర్తుతెలియని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతరులను నిందితులుగా చేర్చారు.ఎల్ఐసీ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కుట్ర, మోసం, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆర్‌కామ్ ఆర్థిక పరిస్థితిపై తప్పుడు సమాచారం ఇచ్చి, ఆస్తులకు మించిన భద్రత ఉందని నమ్మించి, రూ.4,500 కోట్ల విలువైన నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) ఎల్ఐసీకి మోసపూరితంగా అంటగట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీడీవో ఇండియా ఎల్ఎల్‌పీ అనే సంస్థ 2020 అక్టోబర్ 15న ఇచ్చిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ఎల్ఐసీ తన ఫిర్యాదుకు ఆధారంగా చూపింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సేకరించిన నిధులను దుర్వినియోగం చేయడం, అనుబంధ సంస్థల ద్వారా నిధులను దారి మళ్లించడం, నకిలీ బిల్లులతో నిధులు పొందడం వంటి అనేక అక్రమాలకు ఆర్‌కామ్ పాల్పడినట్లు ఆడిట్‌లో తేలింది.ఆర్‌కామ్, అనిల్ అంబానీపై సీబీఐ కేసులు నమోదు చేయడం ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నేతృత్వంలోని పలు బ్యాంకులను మోసం చేశారన్న ఆరోపణలపై మూడు కేసులు నమోదయ్యాయి. ఎస్‌బీఐకి రూ.2,929.05 కోట్లు నష్టం కలిగించారన్న కేసులో సీబీఐ అధికారులు అనిల్ అంబానీని ఢిల్లీలో రెండు రోజుల పాటు విచారించారు కూడా. ఎస్‌బీఐతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి పలు బ్యాంకులు కూడా ఆర్‌కామ్‌పై ఫిర్యాదులు చేశాయి. ప్రస్తుతం ఈ కేసులన్నింటిపైనా దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ వెల్లడించింది.

# ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

యూరప్‌లోని సుదూర ప్రాంతాలను సైతం తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా చేపట్టిన సైనిక చర్యను సమర్థిస్తూ, ఇరాన్ ఆయుధ కార్యక్రమాలతో ప్రపంచానికి పెను ముప్పు ఉందని ఆయన హెచ్చరించారు.

ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రూబియో మాట్లాడుతూ, ఇరాన్ ఇటీవల ప్రయోగించిన క్షిపణులు తమ అంచనాలకు మించిన సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. "ఆ క్షిపణులు యూరప్‌లోని చాలా ప్రాంతాలకు చేరగలవు" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అమెరికా ప్రధాన భూభాగాన్ని కూడా లక్ష్యంగా చేసుకునే దీర్ఘశ్రేణి క్షిపణుల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలను వేర్వేరుగా చూడలేమని రూబియో స్పష్టం చేశారు. "ఇరాన్ ఇప్పటికే 60 శాతం స్వచ్ఛతతో యురేనియంను శుద్ధి చేసింది. కేవలం 12 నుంచి 14 రోజుల్లోనే దాన్ని 90 శాతం స్వచ్ఛతకు (అణుబాంబు తయారీకి అవసరమైన స్థాయి) చేర్చగలదు. అణుబాంబులో ఉపయోగించడానికి తప్ప 60 శాతం శుద్ధి చేసిన యురేనియం వల్ల మరో ప్రయోజనం ఉండదు" అని ఆయన వివరించారు.

ఇరాన్ తన అణు కార్యక్రమానికి రక్షణ కవచంగా అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్య ప్రారంభించామని రూబియో తెలిపారు. ఇరాన్ వాయుసేన, నౌకాదళాన్ని ధ్వంసం చేయడం, క్షిపణి లాంచర్లను నిర్వీర్యం చేయడం, డ్రోన్లు, క్షిపణుల తయారీ ఫ్యాక్టరీలను ధ్వంసం చేయడం వంటి నాలుగు లక్ష్యాలతో ఈ ఆపరేషన్ సాగుతోందని చెప్పారు. "ఈ లక్ష్యాల సాధనలో మేము అనుకున్నదానికంటే వేగంగా ఉన్నాం. లక్ష్యానికి చాలా దగ్గరగా ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సైనిక చర్య కొనసాగుతున్నప్పటికీ, చర్చల ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇరుపక్షాల మధ్య సందేశాలు మార్పిడి జరుగుతున్నాయని రూబియో అన్నారు. అయితే, చర్చల పేరుతో కాలయాపన చేయడాన్ని సహించబోమని, దొంగచాటు చర్చలకు అంగీకరించబోమని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాకు ఇరాన్ ఆటంకం కలిగిస్తే అది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

భాగంగా జరిగే ఈ కల్యాణ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది.ఈ వేడుకలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో పాటు మనవడు నారా దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు.

# ఏపీ ప్రజలకు అభినందనలు.. కానీ మా సంగతేంటి?

- మొదటి పేజీ తరువాయి

అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరైనది కాదని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి నిర్మాణ ఖర్చులు, ఇతర అంశాలపై జగన్ చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆయన పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో తాను స్వయంగా అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకున్నానని, జగన్ మాత్రం నోటికి వచ్చిన లెక్కలు చెబుతున్నారని విమర్శించారు.

**అమరావతికి తిరుగులేని చట్టబద్ధత**

అమరావతి రాజధాని విషయంలో జగన్ ఇకపై ఎలాంటి గందరగోళం సృష్టించలేరని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014కు కీలక సవరణ చేసిందని, సెక్షన్ 5, సబ్-సెక్షన్ 2లో అమరావతి రాజధాని ప్రాంతాన్ని (217 చదరపు కిలోమీటర్లు) స్పష్టంగా నిర్వచించిందని తెలిపారు. ఈ చట్టసవరణతో రాజధానిపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని అన్నారు. గతంలో జగన్ ఆడిన "మూడు ముక్కలాట"కు ఈ సవరణతో తెరపడిందని, ఇకపై ఆయన ఎన్ని వేషాలు వేసినా చెల్లవని వ్యాఖ్యానించారు.

**ప్రజాధనంతో కాదు.. ల్యాండ్ పూలింగ్‌తోనే నిర్మాణం**

అమరావతి నిర్మాణానికి రూ. 2 లక్షల కోట్లు అవుతుందని జగన్ చెప్పడం హాస్యాస్పదమని మంత్రి నారాయణ కొట్టిపారేశారు. ప్రజాధనం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండానే రాజధాని నిర్మాణం జరుగుతుందని పునరుద్ఘాటించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ల్యాండ్ పూలింగ్ విధానమే దీనికి ఆధారం. రైతుల నుంచి సమీకరించిన భూమిని అభివృద్ధి చేసి, వారికి కొంత వాటా ఇచ్చాక మిగిలిన ప్రభుత్వ భూమిని అమ్మి, ఆ డబ్బుతోనే నిర్మాణాలు చేపడతాం. దీనికోసం ప్రస్తుతం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటాం. ప్రభుత్వం వద్ద సుమారు 5,000 ఎకరాలకు పైగా భూమి ఉంది. భవిష్యత్తులో దీని విలువ పెరిగాక అమ్మితే, ఆ డబ్బుతో అప్పులు తీర్చడమే కాకుండా, రాష్ట్రానికి అదనపు ఆదాయం కూడా వస్తుంది" అని ఆయన వివరించారు.

**ఆర్థిక వృద్ధి కేంద్రంగా అమరావతి**

అమరావతి కేవలం పరిపాలనా రాజధాని కాదని, రాష్ట్రానికి ఒక ఆర్థిక చోదక శక్తి (ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్)గా మారబోతోందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. "ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 70 శాతం ఒక్క హైదరాబాద్ నుంచే వస్తోంది. అదేవిధంగా కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, మహారాష్ట్రకు ముంబై ఆర్థిక కేంద్రాలుగా ఉన్నాయి. ఆ నగరాల నుంచి వచ్చే ఆదాయాన్ని మిగతా జిల్లాల అభివృద్ధికి పంచుతున్నారు. అదే దూరదృష్టితో చంద్రబాబు అమరావతిని నిర్మిస్తున్నారు" అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి నిర్మించడం ద్వారా పర్యాటకం, హోటల్ రంగం అభివృద్ధి చెంది, వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు.

**2028 ఆగస్టు డెడ్‌లైన్**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు వేగంగా జరుగుతాయని, 2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. కొన్ని భవనాలు ఇప్పటికే పూర్తయ్యాయని, దశలవారీగా మిగతా పనులు కూడా పూర్తవుతాయని చెప్పారు. తాము ప్రజల కోసం రాజధాని కడుతుంటే, జగన్ మాత్రం తన బొమ్మను సర్వే రాళ్లపై వేసుకోవడానికి రూ.750 కోట్లు, హైదరాబాద్, వైజాగ్‌లలో ప్రజాధనంతో ప్యాలెస్‌లు కట్టుకున్నారని తీవ్రంగా ఆరోపించారు.గత ఐదేళ్లలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులను జగన్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను మంత్రి గుర్తుచేశారు. మహిళలని కూడా చూడకుండా బూటుకాళ్లతో తన్నారని, లాఠీఛార్జీలు చేసి, ఫెన్సింగ్ వేసి నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల త్యాగాలకు, పోరాటానికి ఈరోజు చట్టసవరణతో న్యాయం జరిగిందని, ఇక రాష్ట్ర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# విద్యార్థులతో భోజనం చేస్తున్నా గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి



**సాలూరు పెన్ పవర్ ఏప్రిల్ 1:** సాలూరు మండలం సాలూరు పట్టణం పరిధిలో మధ్యాహ్న భోజన పథకం ఏ విధముగా జరుగుతుందని గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి బుధవారం ఉదయం సాలూరు మండలం నెలిపర్తి అప్పర్ ప్రైమరీ పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులను కోరారు. అనంతరం సాలూరు పట్టణంలో కె హెచ్. స్కూలు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పిల్లలతో మాట్లాడి పిల్లలకు వండిన ఆహార పదార్థాలు పరిశీలించి పిల్లలతో మంత్రి సంధ్యారాణి భోజనం చేశారు. పిల్లలను తమాషా తమ సొంత బిడ్డలవాలే చూసుకోవాలని మంచి ఆహార పదార్థాలు పెట్టాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# పెందుర్తి జోన్‌లో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు!

- పెందుర్తి జోనల్ కమిషనర్ పాత్రపై సందేహాలు!
- ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం!
- అదనపు అంతస్తులు -- నిబంధనల ఉల్లంఘన!
- కాలం చెల్లిన ప్లాన్‌తో నిర్మాణం!
- అధికారుల పేరుతో బెదిరింపులు!

**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** స్థానిక పెందుర్తి జోన్ పరిధిలో అక్రమ యూసీ (అనాధరేజుడ్ కన్స్ట్రక్షన్)లు నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తున్నదన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా జోనల్ కమిషనర్ వ్యవహారంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణం రెవెన్యూ వార్డ్ నెం.72 (ప్రస్తుతం జీవీఎంసీ వార్డ్ 93), గొల్ల నారాయణపురం, సింహాచలం రోడ్, బృందావనం లాడ్జ్ వెనుక భాగంలో జరుగుతోంది.

**ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం..**

స్థానికుల సమాచారం మేరకు, అనుమతి పొందిన బిల్డింగ్ ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. సెట్‌బ్యాక్ నిబంధనలను ఉల్లంఘించడం, అనుమతి లేని సైడ్ మెట్లు నిర్మించడం వంటి అంశాలు గమనించబడ్డాయి.

**అదనపు అంతస్తులు -- నిబంధనల ఉల్లంఘన..**

స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదనంగా మరో అంతస్తు నిర్మాణం కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఇది పూర్తి స్థాయిలో అనధికారిక నిర్మాణంగా భావిస్తున్నారు.

**కాలం చెల్లిన ప్లాన్‌తో నిర్మాణం..**

బిపి నెంబర్ 1086/1660/బి/జెడ్6/ఈజీఈ/2020కు సంబంధించిన ప్లాన్ కాలం చెల్లినప్పటికీ, అదే ఆధారంగా నిర్మాణం కొనసాగుతోందని సమాచారం. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా పనులు జరగడం చట్ట విరుద్ధమని స్థానికులు చెబుతున్నారు.

**జోనల్ కమిషనర్‌పై ఆరోపణలు..**

అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన బాధ్యత ఉన్న జోనల్ కమిషనర్ ఇలాంటి నిర్మాణాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం వల్లే ఈ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


**అధికారుల పేరుతో బెదిరింపులు..?**

సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ స్థాయి అధికారుల పేర్లు ప్రస్తావిస్తూ, బిల్డింగ్ యజమాని పరిశీలనకు వచ్చిన వారిని వెనక్కి పంపించాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇది వ్యవస్థపై మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు తక్షణం స్పందించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు. పెందుర్తి జోన్‌లో జరుగుతున్న ఈ ఘటన, నగరంలో అక్రమ నిర్మాణాలపై అధికారుల వైఖరిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. బాధ్యతాయుత చర్యలు తీసుకోకపోతే, ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## జీవీఎంసీ వార్డులు 98 నుండి 120 కి పెంచుతూ జీవో జారీ

**"మాజీ"లకు ఆశలు నింపిన జీవో.**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 1:** జీవీఎంసీ 98 వార్డుల నుంచి120 వార్డుల విభజనతో ఆశావాహులలో ఆసక్తిని రేకిస్తున్నాయి. 2021 ముందు 72 వార్డులు, 2020 తర్వాత 98 వార్డులు, 2026 లో కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన అనంతరం జీవో వెలవడంతో ఆశావాహులు ఆసక్తిని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.గత కొద్ది కాలంగా వార్డుల,జోన్ విభజన తజ్జనభజన అనంతరం 120 వార్డులు పెంచుతూ జీవో వెలవడంతో "మాజీల" ఆశలకు జీవం పోసినట్లు అయింది.

# సబ్సిడీతో మొక్కలకు రక్షణ కంచెలు మంజూరు చేయాలి

- మండలంలో గల ఉపాధి హామీ కార్మికులకు సబ్సిడీ ద్వారా మొక్కలకు కంచెలు మంజూరు చేయాలి.
- ఉపాధి హామీ మేట్ లను కొనసాగించాలి.
- గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 01:**మండలంలో ఉన్న 23 పంచాయతీల్లో ఉన్న ఉపాధి హామీ పథకం కార్మికులకు సిల్వర్ మొక్కలు సరఫరా చేసి నటువంటి లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం నుండి మొక్కల రక్షణ కొరకు ఇనుప కంచెలు సబ్సిడీ ద్వారా మంజూరు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను ఉపాధిహామీ పిడి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. సిల్వర్ మొక్కలతో పాటు జాప్ర, నేరేడు, జామ, మామిడి మొక్కలు ఉపాధి హామీ పథకం నుండి ప్రతి ఏడది సరఫరా చెయ్యాలని అన్నారు. మండలంలో ఉన్న అన్ని పంచాయతీలలో ఉన్న భూసారాన్ని బట్టి మట్టిని పరిశోధన చేసి లోకల్ నర్సరీలనే ప్రోత్సహించాలని, అలాగే ఉపాధి హామీ మేట్లను కొనసాగించాలని, కూలి రేట్లు పెంచాలని, విబిజి రాంజీ పేరు తొలగించాలని తదితర డిమాండ్లతో ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు స్థానిక ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రజావేదిక సభ వద్ద వినతి పత్రాన్ని సమర్పించి కోరమన్నారు. వినతి పత్రంపై పిడి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మఠం నర్సింగరావు పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకం పేరుతో గిరిజన సంస్కృతిని దెబ్బతీస్తే సహించబోము




- గిరిజన చట్టాలకు లోబడి చేస్తే వాటర్ ఏరో డ్రోమ్ ప్రాజెక్టుకు అనుకూలమే.
- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి అమలు చేయాలి.
- ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 01.**పర్యాటకం పేరుతో గిరిజన సంస్కృతిని దెబ్బతీస్తే సహించబోము అనీ, గిరిజన చట్టాలకు లోబడి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి చేస్తామంటే తామంత స్వాగతిస్తామని ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఆమె బుధవారం అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతూ.. జోలాపుట్టు సరస్సులో వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్టు ఏర్పాటుకు తామంతా అనుకూలమే కానీ గిరిజన చట్టాలకు లోబడి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి చేస్తామంటే తామంతా స్వాగతిస్తామని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి విజయనగరం ప్రాంతీయ కార్యాలయం వారితో పాటు ఐటీడీఏ పీవో శ్రీ పూజ హాజరైన ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరయ్యారయి పబ్లిక్ హీరింగ్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాటర్ ఏరో డ్రోన్ ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం తెలుపుతూనే కొన్ని నిబంధనలను విధించారు. 1/70 చట్టం, ఐదో షెడ్యూల్, పీసా చట్టానికి లోబడి ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాలని సూచించారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఎయిర్పోర్ట్స్ అథారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ముందుకు రావడం సంతోషమే అయినా తమ పెత్తనం చలాయించాలని ప్రయత్నం చేస్తే మాత్రం తామ అంగీకరించబోమని స్పష్టం చేశారు. 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని పర్యావరణం కాలుష్యం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డుడుమ, మాచ్ ఖండ్, జోలాపట్టు ప్రాంతాల పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన మంచిదేనని కానీ ఇటీవల పెరిగిన టూరిస్ట్ ల సంఖ్య నేపథ్యంలో లంబసింగి వంజంగి వంటి ప్రాంతాల్లో విచ్చలవిడిగా టెంట్ల వేయడం ప్లాస్టిక్ వినియోగం అత్యధికంగా ఉండడం వంటి విషయాలు ఇక్కడ పూర్తిగా నిషేధమని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎటువంటి ఉపాధి అయినా అది స్థానికులకే ఇవ్వాలని ప్రధానంగా ఆమె డిమాండ్ చేశారు. జోలాపుట్ రిజర్వాయర్ వచ్చినప్పుడు ఇక్కడ గ్రామాల వారిని లంబసింగి తరలించి అక్కడ పునరావాసం కల్పించారని అటువంటి పరిస్థితులు ఏ ప్రాజెక్టు వచ్చినా మళ్ళీ పురావృతం కాకుండా చూడాలని తమ ధ్యేయమన్నారు. పర్యాటకం పేరుతో గిరిజన సంస్కృతి దెబ్బతినేలా చేసినా, అసాంఘిక కార్యక్రమాలకు వేదికలుగా మార్చిన తాము సహించబోమన్నారు. గతంలో జరిగినటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని స్థానికులకు ఇచ్చే ఉపాధిని చట్టబద్ధంగా ఇస్తున్నట్లు హామీ ఇవ్వాలని పేర్కొన్నారు. జోలాపుట్ రిజర్వాయర్ కు నీరు వచ్చే గెడ్డపై అనేకమంది మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారని వారి ఉపాధికి నష్టం కలగకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవాలు.




**గుమ్మలక్ష్మీపురం మార్చి 01 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.వరం కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.ఆహ్లాధాకరమైన వాతావరణంలో అన్ని వసతులతో ఉన్న ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తుండడం చాలా ఆనందంగా ఉందనని కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలలో నిలిచి పుట్టిన గ్రామానికి చదువుకున్న కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆకర్షణగా నిలిచారు.దీనిలో భాగంగా అమ్మాయిలు చేసిన స్వాగతం నృత్యం,అబ్బాయిలు చేసిన రైతన్నల సందేశాత్మక నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపీ

**రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత**

**ములగాడ, పెన్ పవర్,ఏప్రిల్ 04 :**పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబా బు పేర్కొన్నారు. సభ్యత్వం ఒక కార్డు మాత్రమే కాకుండా, అవసర సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే సాధనమని ఆయన అన్నారు.నియోజకవర్గంలోని 58వ వార్డులో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన పార్టీ సభ్యురాలు కన్నూరి లక్ష్మి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే గణబా బు ఆమె వారసులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఈ బీమా పథకం, అవసర సమయంలో కుటుంబాలకు తోడ్పడుతుందని తెలిపారు. కన్నూరి లక్ష్మి కుటుంబానికి అందించిన ఆర్థిక సాయం వారి పిల్లల భవిష్యత్తుకు కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావిస్తూ, వారి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరి, కోరాడ శ్రీనివాసరావు, నక్క లక్ష్మణరావు, మితిరెడ్డి శంకర్, వై.వి. శ్రీనివాస్ రావు, నాగేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## 66 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ





**గాజువాక : పెన్ పవర్, ఏప్రిల్ 01:**జీవీఎంసీ 66 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు . ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా అజీమాబాద్ ,సీతారాం నగర్, బిసి రోడ్, ఇందిరా కాలనీ, కైలాష్ నగర్, శివాజీ నగర్ లో లబ్ధిదారులందరికీ పెన్షన్ పంపిణీ చేశారు .మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ గాజువాక నియోజవర్గాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు దూసుకు వెళ్తున్నారని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులో చేపట్టారని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకటో తారీఖున సెలవు దినం వస్తే ముందుగానే అవ్వ ,తాతయ్యలకు దివ్యాంగులకు వితంతువులకు పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి ముర్తాజా, విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, గాజువాక నియోజవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ , వార్డు యూనిట్ ఇంచార్జ్ షేక్ ఇమామ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నెల్లి సాధురావు, యూనిట్ ఇంచార్జ్ మౌలాలి , వార్డు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ రెడ్డి, మిశ్రా ,అన్సర్ వల్లి మోతి మరియు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.


## రైల్వే 'గ్రూప్-డి' అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 1:** రైల్వే రిక్రూట్‌మెంట్ గ్రూప్–డి–2026 పరీక్షలకు సిద్ధమవుతున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ ఇ.అనూరాధ తెలిపారు. మొత్తం 100 మంది అభ్యర్థులను పదో తరగతి మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, రెండు నెలల పాటు ఉచిత కోచింగ్‌తో పాటు స్టైపెండ్, స్టడీ మెటీరియల్ అందజేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రైల్వే గ్రూప్–డి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే ఈ శిక్షణకు అర్హులని స్పష్టం చేశారు.

అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదో తరగతి మార్కుల జాబితా, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (లక్ష లోపు ఆదాయం), ఆధార్, బ్యాంకు పాస్‌బుక్, రైల్వే దరఖాస్తు ప్రతి మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జతచేసి ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు శ్రీకాకుళం, వాంబే కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 8332852106 లేదా 7382975679 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## కొరపాం పాఠశాలను ఎమ్మెల్యే రవికుమార్ ఆకస్మిక తనిఖీ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 1 :** ఆముదాలవలస మండలంలోని కొరపాం గ్రామ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును స్వయంగా పరిశీలించిన ఆయన, వంటశాలను తనిఖీ చేసి ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ అమలుపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం ఎటువంటి ఆడంబరాలు లేకుండా సాధారణ విద్యార్థిలా పిల్లలతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు మరియు భోజన రుచిపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాల అమలులో, ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించే ప్రసక్తే లేదని రవికుమార్ హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం అధికారుల బాధ్యతని, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని శేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు నూకరాజు, వండాన ఉదయ్ కుమార్, అన్నేపు భాస్కర్ రావు, సర్పంచ్ సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఏప్రిల్ 1 :** చేనేత కార్మికులపై విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా మగ్గం నేతన్న లకు నెలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గం(పవర్ లూమ్) నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాలి హడ్కో కాలనీలో ప్రజా సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్ తో కలసి గడపగడపకు వెళ్లి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు పారదర్శకంగా అందే విధంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి సహకరిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేసి ప్రజల నుండి సూపర్ హిట్ సంతృప్తి స్థాయి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలలో మట్టి రోడ్లు లేని సిమెంటు రోడ్లు నిర్మించాలన్న తపనతో అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామన్నారు. కొత్తపేట అభివృద్ధి మాదిరిగా కోటబొమ్మలిలో కోటి రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, 60 లక్ష రూపాయలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బ్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఒకే ఒక డిగ్రీ కళాశాల కోటబొమ్మాలిలో మంజూరు చేసి కోటబొమ్మాలి గౌరవాన్ని పెంపొందించామన్నారు. కోటబొమ్మాలి, టెక్కలి, సంతబొమ్మాలి మండలం లక్ష్మీపురం వద్ద నిరుపేదలకు పంపిణీ చేసేందుకు 95 శాతం నిర్మాణం చేపట్టిన హూద్ హూద్ ఇళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తిరిగి తమ ప్రభుత్వం 8 కోట్ల రూపాయలను మంజూరు చేసి టెండర్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఆరు మాసాల్లో హూద్ హూద్ ఇళ్లను పూర్తిచేసి అర్హత కలిగిన నిరుపేదలకు కేటాయిసమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రంలో మూడు ప్రాజెక్టులు మంజూరు కాగా నియోజవర్గానికి 620 కోట్లు మంజూచేసి రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి శుద్ధ జలాలు అందించే బృహత్కర కార్యక్రమం చేపడతున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు సమాంతర జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ , గూగుల్ సెంటర్ ఏర్పాటు వల్ల లక్షల 50 మందికి ఉపాధి లభించనునట్టు తెలిపారు. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ కు 17 వేల కోట్లు సహకారం అందించి ప్రభుత్వం ఆదుకున్నట్లు తెలిపారు. 3 వేల కోట్లు కేటాయించి వచ్చే రెండేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి రాజధాని పనులు పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటనతో కాలయాపన చేసిందని అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల తెలుగు ప్రజల ఆకాంక్ష, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం నెరవేరనందన్నారు. మూలపేట పోర్టుకు భూములతో పాటు ఆ ప్రాంత మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉప్పు భూములు అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో ఇటీవల 380 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు వివరించారు. పోర్టుకు నాలుగు లైన్ల రహదారి, రైల్వే మార్గం నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మూలపేట, విష్ణు చక్రం గ్రామ ప్రజలకు పునరావాసం కింద నౌపడ వద్ద నిర్మించిన కాలనీ లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కోటబొమ్మాలి కొత్తమ్మ తల్లి అమ్మవారు పండుగ ప్రభుత్వ అధికారిక పండుగగా ప్రకటించి కొత్తపేట నుండి కోటబొమ్మలి వరకు జిల్లా మినరల్ డెవలప్మెంట్ నిధులతో రహదారులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.

జిల్లాలో 3లక్షల 60 వేల మంది పింఛన్దారులకు 130 కోట్లు, టెక్కలి నియోజకవర్గంలో 41 వేల మందికి ర17.7 కోట్లు, కోటబొమ్మాలిలో వేయి మంది లబ్ధిదారులకు 43 లక్షలు స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం సిబ్బంది ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సామాజిక పింఛన్లు పంపిణీ పారదర్శకంగా పంపిణీ జరగాలని, సాంకేతిక సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ప్రజలు స్వచ్ఛత పాటించి పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం కృష్ణమూర్తి, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు బోయిన గోవింద రాజులు, కోటబొమ్మాళి పీ ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## మంచినీటి పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ కె.సుభద్ర





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ పరిధిలోని బుడ్డమానుపాకలు చిన్న గొంది గ్రామంలో పంచాయతీ నిధులతో నిర్మించిన గ్రావిటీ వాటర్ పథకాన్ని స్థానిక సర్పంచ్ కోర్ర సుభద్ర, ఎంపీటీసీ రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ పథకం ప్రారంభంతో గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న మంచినీటి సమస్యకు పరిష్కారం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు తాగునీరు సులభంగా అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కృప, గ్రామస్తులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి నాయకులు ఎన్ని కట్టు కథలు చెప్పినా ప్రజలు నమ్మరు...




ఎమ్మెల్యే కళా వెంకటరావు..

**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 1..** రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు అవుతున్న అమరావతి రాజధానిపై శాసనమండలి సభ్యుడు బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు కోడిగుడ్లపైన వెంట్రుకలు పీకుతున్నట్లు ఉన్నాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధతతోనే అమరావతి రాజధాని ఏర్పాటు జరుగుతుందని అది చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది రాజారెడ్డి, బొత్స సత్యనారాయణ రాజ్యాంగాలు కాదని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోని భావితరాలకు అవసరమైన అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు ఆటవిక పాలన చూశారన్నారు. వారి రాజ్యాంగం ప్రకారం రప్ప రప్ప పేరుతో దాడులు, కిట్టని వారిపై కేసులు, ప్రజా సంక్షేమ అభివృద్ధి తుంగలో తొక్కి దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగా వైసిపి నాయకులు పనిచేశారని, అందుకే గమనించిన ప్రజలు 151 సీట్లు ఉండి 11 సీట్లకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. బొత్స అండ్ కంపెనీ ఇప్పటికైనా పిచ్చి మాటలు మానుకోవాలని హెచ్చరించారు. విభజన చట్టం ప్రకారమే రాష్ట్ర విభజన జరిగింతర్వాత అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధతతో సిద్ధం చేశామన్నారు. చట్టం తన పని తాను చేసుకు పోవడాన్ని పదవులు లేని వైసిపి నాయకులు రెండు జిల్లాల్లో కూడా జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మూలపేటకు ఎన్టీ రామారావు పరిపాల నుండే పోర్టు నిర్మాణానికి సలహాలు ప్రారంభమయ్యాయని తరువాత కాలంలో విజన్ ఉన్న నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిస్థాయి పోర్టు ఏర్పాటుకు సలహాలు చేశారని, వైసిపి ఐదేళ్ల పాలనలో 30% మాత్రమే పూర్తయిన పోతు పనులు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 70 శాతం పూర్తి చేసామని వివరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, రాష్ట్ర అభివృద్ధిని కుంటి పరచడానికి వైసిపి నాయకులు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి వైసీపీ నాయకులు ఎన్ని కట్టుకథలు చెప్పిన ప్రజలు నమ్మరు అన్నారు. మూలపేట పోర్ట్ , జిఎంఆర్ ఎయిర్పోర్ట్, ఏర్పాటు, అనకాపల్లిలో 20 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం, విశాఖపట్నంలో 90 వేల కోట్లతో గ్రీన్ ఎనర్జీ తో పాటు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు గుండెలు బాదుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం చట్టాలు విధివిధానాల పట్ల వైసిపి నాయకులు పూర్తి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని హితువు పలికారు. 11 సీట్లకే పరిమితమైన వైసీపీ నాయకులు భవిష్యత్తులో వాటిని కూడా కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మాజీ ఎంపీపీ పైల బలరాం, వెంపటాపు లక్ష్మనాయుడు, ఇజ్జిరోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ బరోసా పించన్లు పంపిణి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం/పొందూరు. ఏప్రిల్ 01 :** పొందూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణి కార్యక్రమం జోరుగా సాగింది. ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియూసి చైర్మన్ కూన రవికుమార్ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణి కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొని లబ్దిదారులము పించన్లు పంపిణి సచివాలయ సిబ్బందితో కలసి చేపట్టారు. మండలంలోని కనిమెట్ట గ్రామంలో టిడిపి నేత మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు ఆద్వర్యంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణి చేసారు. ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతీనెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణి చేపడుతుందని, ఎక్కడ ఎటువంటి అవకతవకలు లేకుండా నేరుగా లబ్దిదారులకు పించన్లు అందిస్తోందని, ఇది టిడిపి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని టిడిపి నేత, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పైడి గోపాలరావు, కూన కృష్ణమూర్తి, అన్నెపు జనార్ధనరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డి కొండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొర్ర సీతమ్మకు నూతన వితంతు పింఛన్ మంజూరు చేసి పంపిణీ చేశారు. ఈ పింఛన్‌ను తెలుగుదేశం పార్టీ పంచాయతీ కార్యదర్శి పనసల చిట్టిబాబు, పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, జనసేన పార్టీ నాయకులు వసుపరి పొన్నాలు చేతుల మీదుగా గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మి విమల పంపిణీ చేశారు. అలాగే గ్రామ పెద్దలు గబులంగి అబ్బాయి దొర, మర్రి ఇమ్మానియేల్ (చిరంజీవి) తదితరులు హాజరయ్యారు. గ్రామస్తులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.


# జర్నలిస్టులు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి
- వైద్యారోగ్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్




**విజయనగరం టౌన్, పెన్ పవర్, ఏప్రిల్ 01 :** జిల్లాలోని పాత్రికేయులంతా తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు గత ఐదు రోజులుగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని, బుధవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాత్రికేయులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు గురించి తెలుసుకున్నారు. తాను కూడా స్వయంగా బిపి, షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. పాత్రికేయులకు రిపోర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పని ఒత్తిడిలో పడి జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని విస్మరించడం సరికాదని అన్నారు. తమతోపాటు, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మధ్యవయసు వచ్చిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి వైద్య పరిక్షల కారణంగా శరీరంలో దాగిఉన్న అనారోగ్య లక్షణాలను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా తమ శరీర ఆరోగ్యంపై ఒక అవగాహన కూడా ఏర్పడుతుందని అన్నారు. ఈ శిబిరాన్ని జర్నలిస్టులంతా ఉపయోగించుకొని, తమతోపాటు, కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ కోరారు.

సమాచార శాఖ ఎడి పి.గోవిందరాజులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతోబాటు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టులతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా మార్చి 28 నుంచి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 141 మంది జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో కలిపి 362 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, సుమారు 120 మందికి పరీక్షలు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రతీఒక్కరూ జర్నలిస్టు హెల్త్‌కార్డును పొందాలని సూచించారు. అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.




## అర్హులందరికీ ఆర్థిక భరోసా -- పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 1:**అరకు నియోజకవర్గంలోని హుకుంపేట మండలం ములియపుట్ పంచాయతీ పరిధిలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (+జజ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వృద్ధులకు 4,000, వికలాంగులకు ?6,000, ఒంటరి మహిళలకు 4,000, వితంతువులకు 4,000, సికిల్ సెల్ అనీమియా బాధితులకు 10,000, ప్యారాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి 15,000 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మళ్లీ పుంజుకుందని చెప్పారు.

భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి--ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడగా వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యానప్రకాశ్, డైరెక్టర్ కొర్ర వాసుదేవ, దారేలా సర్పంచ్ పాండురంగస్వామి, మాజీ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, టీడీపీ నాయకులు శంకరరావు, మురళి, మల్లేష్, అనంతగిరి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస సంత ఆసీలు పాట రూ.54,500కు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని పెదవలస పంచాయతీ పరిధిలోని పెదవలస గ్రామ సంత ఆశీలు పాటను బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముగ్గురు పాల్గొనగా, కంకిపాటి ప్రదీప్ కుమార్ రూ.54,500కు పాటను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, దొరబాబు, వైసీపీ నాయకులు లంబసింగి రమేష్, గిరిబాబు, నూకరాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో "మొబైల్ రికవరీ మేళా"

**బాధితులకు రూ.7 లక్షల విలువైన 65 మొబైల్ ఫోన్లు అందజేత**






**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 1:** అల్లూరి జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా పని చేస్తోంది. ఇందులో భాగంగా బుధవారం నాడు పోలీస్ కార్యాలయంలో ఆవరణలో మొబైల్ రికవరీ మేళా"ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఐ.పి.ఎస్. పాల్గొని, 29.10.2025 శీ 05.01.2026 మధ్య కాలంలో పోగొట్టుకున్న 65 మొబైల్ ఫోన్లను (విలువ సుమారు రూ. 7 లక్షలు) రికవారి చేసి సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశారు.

సరిహద్దులు దాటిన గాలింపు:

కేవలం మన జిల్లాలోనే కాకుండా, పొరుగు జిల్లాలైన తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, విజయవాడ, ఖమ్మం ఇతర జిల్లాలతో పాటు.. ఇతర రాష్ట్రాలైన ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, తెలంగాణ ప్రాంతాల నుండి జిల్లా యంత్రాంగం ఈ ఫోన్లను రికవరీ చేసిందని ఎస్పీ గారు తెలిపారు.

మొబైల్ ప్రాముఖ్యత - ఎస్పీ గారి సందేశం: "ప్రస్తుత కాలంలో మొబైల్ అనేది కేవలం మాట్లాడటానికి ఉపయోగించే పరికరం మాత్రమే కాదు, అది మన 'పర్సనల్ ఐడెంటిటీ'గా మారింది. మన ఫోటోలు, బ్యాంకింగ్ (ఖూ×), ముఖ్యమైన నోట్స్ అన్నీ అందులోనే ఉంటున్నాయి. బాధితుల కళ్ళలో ఆ ఆనందం చూడటమే మాకు నిజమైన సంతృప్తి," అని ఎస్పీ పేర్కొన్నారు.

ఫిర్యాదు విధానం:

మొబైల్ పోయినప్పుడు బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు.

?జజు×= పోర్టల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఞఞ.ఎవఱతీ.ర్రశీఴ.అఅ వెబ్సైట్లో 'హశీర్ వీశీఎఱశ్రీవ' ఆప్షన్ ద్వారా ×వీజు× నెంబర్, ఫోన్ మోడల్ వివరాలు నమోదు చేయవచ్చు, ప్రజలు ఈ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి గారు బాధితులకు వారి మొబైల్ ఫోన్లను స్వయంగా అందజేసి, ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన సందర్భంలో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసులు వేగంగా కేసులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఈ మొబైల్ ఫోన్ల రికవరీలో కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా పోలీస్ అధికారి అభినందించారు. ఎస్సై ాఖ. సాదిక్, పీసీ 3643 హరి విష్ణు, హెచ్‌సీ 429 చి. నాగేశ్వరరావు, హెచ్‌సీ 1241 బి. కనకరాజు, హెచ్‌సీ 158 బర్లా సత్యనారాయణ. పీసీ 2274 పి. రవి కుమార్, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




- 29 కార్మిక చట్టాలను అమలు చేయాలి
- కళ్ళకు గంతలు కట్టి నిరసన - ఎఐటియుసి

**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు ఏప్రిల్ 1 న బ్లాక్ డే పాటించాలని నల్లని రిబ్బన్లు కళ్ళకు కట్టుకొని పాడేరు ఐటిడిఎ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అమర్,జల్లి రాజుబాబు లు పాల్గొని మాట్లాడుతూ నేటి నుండి 4 లేబర్ కోడ్ లను అమలు లోకి తేవటాన్ని నిరసిస్తూ ఈ రోజు బ్లాక్ డే గా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునివ్వడం జరిగిందని.4 లేబర్ కోడ్ లు అయిన వేతన కోడ్ 2019,పారిశ్రామిక సంబంధాల కోడ్2020,సామాజిక భద్రత కోడ్ 2020,వృత్తి భద్రత,ఆరోగ్య పరిస్థితి కోడ్ 2020 లను తీసుకురావటం లో పెద్దఎత్తున కార్మికులకు నష్టం వాటిల్లుతుందని, కార్మిక హక్కులు కాలరయబడతాయని 8 గంటల పనిధినం పోయి 12 గంటలకు పెంచబోతున్నారని అలానే సమ్మె హక్కు కోల్పోతుందని మరియు యూనియన్ ఏర్పాటుకు నిబంధనలు పెద్దఎత్తున పెంచటం వంటి అనేక విధానాలును ఉద్దేశించి కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మె నిర్వహించినప్పటికీ నేటికి కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో భేటీ కాకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు.గతం లో ఉన్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ఎటువంటి స్పందన కేంద్రం నుండి లేదని మండిపడ్డారు. నరేంద్ర మోడీ, అమీత్ షా లు కేవలం కార్పొరేట్ వ్యక్తులకు దేశ లో ఉన్న శ్రమశక్తిని దారపోయటానికి చూస్తుంది తప్ప దేశ సంపద సృష్టి కర్తల అయిన కార్మికులు పట్ల ఆలోచన చేయటం లేదని అన్నారు.4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేవరకు 29 చట్టాలు అమలు కొరకు దేశం లో కార్మిక వర్గం బీజేపీ పై పెద్దఎత్తున పోరాటాలు కు సంసిద్ధం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాంబాబు ఉపాధ్యక్షులు కృష్ణ, శివశంకర్, లక్ష్మయ్య,సత్తిబాబు లు తో పాటుగా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పేరిపి పాఠశాలను సందర్శించిన డైట్ బృందం..



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 1..**డైట్ లెక్చరర్ అన్నారావు ఆధ్వర్యంలో బుధవారం నాడు చీపురుపల్లి మండలంలోని పేరు ప్రాథమిక పాఠశాలను బృందం పరిశీలించింది. డైట్ విద్యార్థులు పిల్లలకు గ్యారెంటెడ్ ఎఫ్ ఎల్ ఎన్ కు సంబంధించి పిల్లలు యొక్క తెలుగు గణితం ఇంగ్లీష్ ల సబ్జెక్టు సంబంధించి ఫైనల్ పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా ఒకటి నుండి ఐదు తరగతుల పిల్లలు యొక్క నైపుణ్యాలను బృందం పరిశీలించడం జరిగిం. పిల్లలకు చేతిరాత పై పరిశీలించి వాళ్ళ పుస్తకాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం పాఠశాల పరిసరాలుపరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మీసాల వెంకటరమణ, ఉపాధ్యాయులు రౌతు రాము, కె రాఘవరావు డైట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 1:** కూటమి ప్రభుత్వం పేదల సేవలోని నిరంతరం ఉంటుందని వారి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని పాడేరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి. పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కావలి గ్రీష్మ తో కలిసి బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందించడంలో ఎదురవుతున్న సమస్యలు ఉంటే తెలియజేయాలని వారి వద్ద తీశారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా టెన్షన్ గా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తుందని చెప్పారు. ఒకవేళ పండగో సెలవరోజో వస్తే ఆలస్యం అవ్వకూడదన్న ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పేదల పక్షపాత ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సరే పేదలకు అందించే సంక్షేమ పథకాల ఎప్పుడు ముందే ఉంటుందన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్లు అందుకుంటున్న వితంతువులు, వికలాంగులు, వృద్ధులు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు ఎంతో గౌరవంగా బతుకుతున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెన్షన్ దారులకు అత్యధిక పెన్షన్ అందిస్తుందని పేర్కొన్నారు. ఇవి మాత్రమే కాకుండా సూపర్ సిక్స్ హామీల్లో సామాజిక పెన్షన్లు, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత సుఖీభవ, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ వంటి ఇవన్నీ కూడా విజయవంతంగా అమలు చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు కు, పవన్ కళ్యాణ్ కు, నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక ఇబ్బందులు ఒకపక్క సంక్షేమ పథకాల అమలు చేస్తూనే మరోపక్క సమాంతరంగా అభివృద్ధి పరుగులు పెట్టిస్తుండడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో శ్రీ పూజ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి , సీనియర్ నాయకులు జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు , పాడేరు పిఏసీఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ , వైస్ ఎంపీపీ శివకుమార్ ,పాల్గొన్నారు.

## పెదవలస సంత ఆసీలు పాట రూ.54,500కు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని పెదవలస పంచాయతీ పరిధిలోని పెదవలస గ్రామ సంత ఆశీలు పాటను బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముగ్గురు పాల్గొనగా, కంకిపాటి ప్రదీప్ కుమార్ రూ.54,500కు పాటను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి కిల్లంగి బాలకృష్ణ, పేసా సభ్యులు దొరబాబు, వైసీపీ నాయకులు లంబసింగి రమేష్, గిరిబాబు, నూకరాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:**మండలంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు జీకే వీధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ సి.హెచ్. ఝాన్సీ భాయ్ తెలిపారు.మొత్తం 57 ఖాళీలకు గాను 1 అంగన్వాడీ కార్యకర్త, 56 ఆయా పోస్టులు, అదనంగా పీఎం జన్మన్ పథకం ద్వారా 4 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోస్టులకు ఎస్టీ వర్గానికి చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు స్థానిక నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, వివాహిత మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. 01-07-2026 నాటికి 21 సంవత్సరాలు పూర్తి చేసి, 35 సంవత్సరాలు మించకుండా వయస్సు ఉండాలని పేర్కొన్నారు.అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను 01-04-2026 నుండి 15-04-2026 సాయంత్రం 5 గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి నేరుగా లేదా పోస్టు ద్వారా సమర్పించాలని సూచించారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు.దరఖాస్తుతో పాటు కులం, నివాసం తదితర ధ్రువీకరణ పత్రాల నకళ్లు గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్టేషన్ చేయించి జతపరచాలని తెలిపారు.

## విశాఖలో రాజకీయ వేడి

35వ వార్డులో వైఎస్సార్సీపీకి షాక్, జనసేనలో భారీ చేరికలు



**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఏప్రిల్ 01:**నగరంలోని 35వ వార్డులో రాజకీయ పరిణా మాలు వేగంగా మారుతున్నాయి. బుధవారం జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్సీపీకి చెందిన పలువురు యువ నాయకులు జనసేన పార్టీలో చేరారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, 35వ వార్డు జనసేన అధ్యక్షుడు లెంక త్రినాథ్, నాయకుడు కడవల రఘు ఆధ్వర్యంలో వైఎ స్సార్సీపీ యూత్ అధ్యక్షుడు గండిబోయిన చి న్నతో పాటు సుమారు 50 మంది యువకులు జనసేనలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీకి 35వ వార్డులో బలమైన నాయకత్వం ఉందని, బలమైన నాయకత్వం ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగా లని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పు డు సూచిస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానని హామీ ఇచ్చా రు.జనసేన సిద్ధాంతాలు, అలాగే నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కళ్లుపాకలు ప్రాంతానికి చెందిన కిరణ్, నవీన్, నాగ్, గణేష్, అరుణ్, రాంబాబు, వాసు, ఖానా భాయ్, సురేష్, రాజు తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 35వ వార్డు ఇంచార్జ్ కోసూరి శ్రీనివాస్, మహిళా నాయకులు రూప, అరుణ తో పాటు బెహరా అశోక్, గాజుల శ్రీను, ఇల్లాపు శ్రీను, సత్తిబాబు, బొందల శ్రీను, కనకరాజు తదితర నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధికి వేగం,సంక్షేమానికి ప్రాధాన్యం



జిల్లా కలెక్టర్‌గా ఎం. అభిషిక్త్ కిశోర్ బాధ్యతలు స్వీకారం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 01 :** విశాఖపట్నం జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని నూతన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. బుధ వారం మధ్యాహ్నం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లా డిన ఆయన, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

విశాఖపట్నం దేశంలో కీలక ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ కేంద్రంగా ఎదుగుతున్న నగరమని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంపై దృష్టి సారిస్తాన న్నారు. ముఖ్యంగా ఐటీ, పరిశ్రమలు, డేటా సెం టర్లు, పర్యాటక రంగాల్లో పెట్టుబడులను ఆక ర్షించే దిశగా చర్యలు తీసుకుంటానని వెల్లడిం చారు. మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపా ధి అవకాశాల పెంపు, పట్టణ--గ్రామీణ సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరి తగతిన పరిష్కరించడం తన బాధ్యతగా భావి స్తున్నానని, జిల్లాలోని అన్ని ప్రాంతాలను సంద ర్శించి స్థానిక అవసరాలకు అనుగుణంగా అభి వృద్ధి ప్రణాళికలు రూపొందిస్తానని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం, పోర్టు ఆధారిత అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ వంటి అంశాలు విశాఖ భవిష్యత్తుకు కీలకమని అభిప్రాయపడ్డా రు. పారదర్శకత, సమర్థతతో పరిపాలన అం దించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం గా పనిచేస్తానని చెప్పారు.తాను నెల్లూరు జిల్లా కు చెందినవాడినని, ఇప్పటివరకు తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సబ్ కలెక్టర్‌గా, ఐటీ డీఏ పీవోగా, మున్సిపల్ కమిషనర్‌గా, జాయిం ట్ కలెక్టర్‌గా పనిచేసినట్లు వివరించారు. అనం తరం అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా, అలాగే ఫైనాన్స్, కమర్షియల్ టాక్స్, ఇండస్ట్రీస్ విభాగా ల్లో సేవలందించినట్లు తెలిపారు. విశాఖ జిల్లా లో సేవలందించే అవకాశం లభించడం ఆనందం గా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ తదితర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# శబల ఆహారమే ఆరోగ్యకరం





- ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరం
- రసాయనాలతో భూమిని సర్వనాశనం చేయవద్దు
- అతిథి, శాసనసభ్యులు, విజయనగరం

**విశాఖ ఏప్రిల్ 1(పెన్ పవర్)**శబల ఆహారమే ఆరోగ్యకరం అని విజయనగరం శాసనసభ్యులు అతిథి వివరించారు. బుధవారం ఉదయం సింహాచలం గోశాల లో సేవ్ సంస్థ నిర్వహించిన శబల భోజనాలు పండుగ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరం, ఆనందదాయకం అని వివరించారు. రసాయనాలతో భూమిని సర్వనాశనం చేయవద్దు అని పిలుపునిచ్చారు. అలాగే మన గాలి, నీరు, ఆహారం ఆరోగ్యకరమైనవిగా ఉండాలని అన్నారు.

వీఎం ఆర్ డి ఎ మెట్రో పొలిటిన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ శబల భోజనాలు పండుగ కు రావటం తన అదృష్టమని భావిస్తున్నానన్నారు. ఈ విధమైన ఆహారం భుజించడం, ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. రైతులు అందరూ ఈ విధంగా పంటలు పండించడం అలవర్చుకోవాలి అని కోరారు.

పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రకృతి కోసం పని చేయడం చాలా గొప్ప విషయం అని వివరించారు. వేలాది మంది ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులు అత్యధిక సంఖ్యలో కలిసి నిర్వహిస్తున్న ఈ పండుగ వెయ్యేళ్ల క్రితం ఏ విధంగా పంటలు పండించి ఆరోగ్యకరంగా అందురూ కలిసి మెలిసి జీవించే వారో ఆ విధంగా ఈ రోజు ఇక్కడ ఒక ఆనందదాయకం అయిన పరిస్థితి ఉంది అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అధికం గా నిర్వహించాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఇఓ జె వెంకటరావు, సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరాం, మిల్లెట్స్ రాంబాబు, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ప్రకృతి రైతులు శ్రీనాథ్ , విశ్రాంత ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానంగా ఈ పండుగ లో మహేష్ అనే రైతు కాంక్రీజ్, థార్ పార్కర్, పుంగనూరు, సాహివాలీ, రాఠీ సంతతి కి చెందిన ఆవులు ప్రదర్శించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ, పిఠాపురం నుంచి వచ్చిన బాలు, ధాన్యం కంకులతో కుచ్చులు తయారీ శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే తాటాకు చాపలు అల్లడం, మట్టి తో కుండలు ఊనడం, వెదురు బుట్టలు అల్లడం, కొబ్బరి ఆకులతో బొమ్మలు తయారు చేయడం, తాటాకు మట్ట తో మంచం నేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు వర్మ నేతృత్వంలో డైరీ ఆవిష్కరణ చేశారు.

## పేదల కళ్ళల్లో సంతోషం నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -పల్లా శ్రీనివాసరావు



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, ఏప్రిల్ 01:**సంక్షేమం అభివృద్ధియే కూటమి లక్ష్యం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక 86వ వార్డు షకీలా జంక్షన్ వద్ద వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలాంట ప్రతికూల పరిస్థితులు ఉన్న ప్రతినెల 1వ తేదీన అర్హులందరికీ ఎన్టీఆర్ ఆసరా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి దిశగా రాష్ట్రంలో కూటమి పాలన అడుగులు వేస్తుందని అన్నారు. లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి కూటమి ప్రభుత్వము అందజేస్తుందని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్ రావు , వార్డ్ సెక్రటరీ జగదీష్ , వార్డ్ ఉపాధ్యక్షులు కొర్లాన రమేష్ , వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ నాగార్జున వెంకటేష్ , గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు గణపతి , వార్డ్ బిసి సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య , వార్డు జనసేన ఇన్చార్జ్ కాదా శ్రీనివాస్, జనసేన నాయకులు గంధం వెంకటరావు , బీసీ సెల్ సెక్రెటరీ బొబ్బిలి శీను, బాలకృష్ణ,సింహాద్రి,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జెర్రిల్ల పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పసుపులేటి నారాయణరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడుతూ, 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలను కేన్సర్ వ్యాధి నుంచి రక్షించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, అర్హులైన బాలికలందరికీ 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మాజిద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


## పెన్షన్ల పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 01:**జివియంసి 66వ వార్డులో ఉదయం 6 గంటల కల్లా ఒకటవ తారీఖు నాడు ఉదయాన్నే అవ్వ, తాతల పెన్షన్ ఇంటింటికి వెళ్లి వార్డ్ కార్యవర్గం ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో కలిసి 90 శాతం పెన్షన్ ఇవ్వడం జరిగింది, ప్రతి ఒక్కరు కళ్ళల్లో ఆనందంతో పాటు ఈ కూటమి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలి అంటూ, ప్రతి ఒక్కరూ టిట్కో ఇల్లులు పొందిన గృహణులు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి, కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు, కార్యక్రమంలో వార్డు నాయకులు భాగస్వామ్యులైతూ 66వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, సీనియర్ నాయకులు ట్రెజరర్ లక్ష్మణరావు, 66 వార్డు మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ బాషా, బూతు ఇన్చార్జి తారకేష్, మరొక బూత్ ఇంఛార్జి, ప్రకాష్ అలాగే పెట్టి బూతు ఇంచార్జ్ పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు.

## సుబ్రహ్మణ్య స్వామి మాలధారణ భక్తులకు వాసుపల్లి సాయం

చైత్ర పౌర్ణమి మహోత్సవాల సందర్భంగా రూ 10,000 విరాళం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,ఏప్రిల్ 01 :**నగరంలోని దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు కోడిపందాల వీధిలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వా మివారి చైత్ర పౌర్ణమి మహోత్సవాల సందర్భం గా మాలధారణ చేసిన భక్తులకు మాజీ ఎమ్మె ల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ రూ.10,000 ఆర్థిక సహా యం అందజేశారు.బుధవారం ఆసీలమెట్టలోని ఆయన కార్యాలయంలో వార్డు ప్రెసిడెంట్ దశ మంతల మాణిక్యాలరావుతో కలిసి భక్తులు వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా మాల దీక్షలు విరమణ సందర్భంగా నిర్వహించే పూజలు, కార్యక్రమాల కు ఉపయోగపడే విధంగా ఈ ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి సందర్భంగా స్థానిక భక్తులు శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామిని భక్తిశ్రద్ధలతో మాల ధరించి ఆరా ధించడం ఆనందదాయకమన్నారు. భక్తుల ఆ ధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.

యూత్ ప్రెసిడెంట్ బంగారు బాబ్జి మాట్లాడు తూ, మాల దీక్షలను ముగించుకుని స్వామివా రికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించను న్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సహా యం అందించిన వాసుపల్లి గణేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్.టి.ఐ.సెక్రటరీ దశ మంతుల చిన్ని, సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీల కృష్ణ, వార్డ్ బీసీ సెల్ ప్రెసిడెంట్ వేణు, ఆలయ అర్చకులు రాఖి, వార్డ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దశమంతల సంతోషి, మాడుగుల నారాయణమూర్తి, మణికంఠ, కృష్ణ, ఆదిత్య, ప్రవీణ్, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, జిల్లా జనరల్ సెక్రటరీ గణగాళ్ల రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమలో పేదల సేవలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ





**ఎమ్మెల్యే గణబాబు, జివిఎంసి కమిషనర్ సంయుక్తంగా కార్యక్రమం**


**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో "పేదల సేవలో" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. 57వ వార్డు పరిధిలోని ఆశివానిపాలెం, దుర్గానగర్ మరియు సాకేత్ పురం ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పీ.జీ.వీ.ఆర్ నాయుడు (గణబాబు) మరియు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ సంయుక్తంగా పాల్గొన్నారు. వారు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పింఛన్లను నేరుగా ఇంటి వద్ద అందించడం వల్ల వృద్ధులు, దివ్యాంగులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ

పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా వారి ఇంటి వద్దకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అధికారులు వార్డులోని ప్రతి వీధిని పర్యటిస్తూ వృద్ధులు, దివ్యాంగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఆర్థిక భరోసాపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్ బాబు, సచివాలయ సిబ్బంది మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న అనకాపల్లి పోలీసులు

- హోం గార్డు కుటుంబానికి రూ.4.24 లక్షల సాయం
- తోటి సిబ్బంది ఒక్కరోజు అలవెన్స్ విరాళం
- ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా చెక్కు అందజేత



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ అనారోగ్యంతో అకాల మరణం చెందిన హోం గార్డు డి.వి. వెంకటరావు కుటుంబానికి అనకాపల్లి జిల్లా పోలీసులు అండగా నిలిచారు. మానవత్వానికి నిదర్శనంగా, జిల్లా పోలీసు శాఖ తరఫున రూ.4,24,120 ఆర్థిక సహాయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. విశాఖ ఆర్.ఐ.ఎన్.ఎల్ స్టీల్ ప్లాంట్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తూ మరణించిన వెంకటరావు కుటుంబానికి ఈ సాయం అందించడం విశేషం. ఈ నిధులు సాధారణంగా సేకరించబడినవి కాకుండా, తోటి హోం గార్డుల సామాజిక స్పృహకు నిదర్శనంగా నిలిచాయి. అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన హోం గార్డులు తమ సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించి, ఒక్కరోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. అదనంగా ఇతర మార్గాల్లో సేకరించిన నిధులతో కలిపి మొత్తం రూ.4,24,120 సమకూర్చి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య దాసరి నీలిమకు చెక్కును అందజేసిన ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "డి.వి. వెంకటరావు మరణం పోలీసు శాఖకు తీరని లోటు. వారి కుటుంబానికి పోలీసు విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఆపదలో తోటి సిబ్బంది స్పందించి సహాయం చేయడం అభినందనీయం. విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందినా సిబ్బంది సంక్షేమం మా ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సి.హెచ్. తిలక్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటన పోలీసు శాఖలో ఉన్న సహకారం, మానవత్వం, పరస్పర మద్దతు విలువలను ప్రతిబింబిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

## ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 01 :** నగరంలోని 29వ వార్డు శ్రీరంగాపురం ప్రాంతం లో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్య క్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొని అర్హులైన లబ్ధిదా రులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద, వికలాంగ, వితంతు కుటుంబాలకు ప్రతి నెల 1వ తేదీ ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందజేస్తూ వారికి ఆర్థిక భరో సా కల్పిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఇంకా, నియోజకవర్గంలోని అర్హు లందరికీ పింఛన్లు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఉదయం వేళల నుంచే సచివాలయ సిబ్బంది కుటుంబ సభ్యుల మాదిరిగా లబ్ధిదారులకు సేవలు అందించడం ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపిడీ శ్రీమతి పద్మావతి, వార్డు ఇంచార్జి గొలగాని రవిశ్వరావు, మాజీ కార్పొరే టర్ బుద్ధల అనురాధ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉరికిటి గణేష్, జనసేన నాయ కులు అంగటి శ్రావణ్ కుమార్, కూటమి నాయ కులు మురళీకృష్ణ, కిలానీ వెంకటేష్ తదితరు లు, సచివాలయ సిబ్బంది మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

## అమరావతితోనే నవ్యాంధ్ర పునర్నిర్మాణం ఎమ్మెల్యే గణబాబు



**ఐదేళ్ల వైసిపి పాలనలో మూడు రాజధానుల డ్రామా అంతం**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అమరావతి రాజధాని అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "మూడు రాజధానుల డ్రామా అంతం -- అమరావతితోనే నవ్యాంధ్ర పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు.

మూడు రాజధానుల విధానంపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన మూడు రాజధానుల విధానాన్ని గణబాబు తీవ్రంగా విమర్శించారు. "మూడు ముక్కలాటలా రాష్ట్రాన్ని విభజించి అభివృద్ధిని వెనక్కి నెట్టారు" అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో అమరావతిను శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ కుయుక్తులపై విజయం సాధించాం


గత ప్రభుత్వం ప్రాంతీయ విద్వేషాలు, కుల విభేదాలు రెచ్చగొట్టి అభివృద్ధిని దెబ్బతీసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి గా ఉన్న జగన్ మోహన్ రెడ్డి విశాఖను రాజధానిగా చేస్తామని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు.

అమరావతిలో ఇప్పటికే నిర్మించిన భారీ మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అమరావతి కోసం రైతులు చేసిన త్యాగాలను గణబాబు కొనియాడారు. భూసేకరణలో కేవలం 90 రోజుల్లో 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల మంది రైతుల త్యాగం ప్రపంచంలో అరుదని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు పాల్గొన్న ఈ నిరసన దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పోరాటంగా అభివర్ణించారు. రైతుల ప్రాణత్యాగం వల్లే అమరావతి విజయం సాధ్యమైందని అన్నారు. అమరావతి -- మౌలిక సదుపాయాల కేంద్రం ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోందని వివరించారు రవాణా: రూ. 2,245 కోట్లతో రైల్వే కనెక్టివిటీ, హై స్పీడ్ రైల్ కారిడార్, సీఆర్‌డీఏ భవనం పూర్తి, ఐఏఎస్/ఐపీఎస్ అధికారుల నివాస గృహాలు

విద్య ఉ ఉపాధి: ప్రముఖ విద్యాసంస్థల ఏర్పాటు చేసారు. వరల్డ్ బ్యాంక్, ఏడీబీ మద్దతుతో భారీ ప్రాజెక్టులు, సమగ్ర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ అని గణబాబు తెలిపారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతిని మూడు ప్రధాన ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేసి "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యాన్ని సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఆదాయం పెరిగి రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు కూడా సమానంగా అభివృద్ధి చెందుతాయని ఆయన స్పష్టం చేశారు.

# శబల ఆహారమే ఆరోగ్యకరం



- ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరం
- రసాయనాలతో భూమిని సర్వనాశనం చేయవద్దు
- అతిథి, శాసనసభ్యులు, విజయనగరం

**విశాఖ ఏప్రిల్ 1(పెన్ పవర్)** శబల ఆహారమే ఆరోగ్యకరం అని విజయనగరం శాసనసభ్యులు అతిథి వివరించారు. బుధవారం ఉదయం సింహాచలం గోశాల లో సేవ్ సంస్థ నిర్వహించిన శబల భోజనాలు పండుగ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరం, ఆనందదాయకం అని వివరించారు. రసాయనాలతో భూమిని సర్వనాశనం చేయవద్దు అని పిలుపునిచ్చారు. అలాగే మన గాలి, నీరు, ఆహారం ఆరోగ్యకరమైనవిగా ఉండాలని అన్నారు. విఎం ఆర్ డి ఎ మెట్రో పొలిటిన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ శబల భోజనాలు పండుగ కు రావటం తన అదృష్టమని భావిస్తున్నానన్నారు. ఈ విధమైన ఆహారం భుజించడం, ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. రైతులు అందరూ ఈ విధంగా పంటలు పండించడం అలవర్చుకోవాలి అని కోరారు. పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రకృతి కోసం పని చేయడం చాలా గొప్ప విషయం అని వివరించారు. వేలాది మంది ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులు అత్యధిక సంఖ్యలో కలిసి నిర్వహిస్తున్న ఈ పండుగ వెయ్యేళ్ల క్రితం ఏ విధంగా పంటలు పండించి ఆరోగ్యకరంగా అందురూ కలిసి మెలిసి జీవించే వారో ఆ విధంగా ఈ రోజు ఇక్కడ ఒక ఆనందదాయకం అయిన పరిస్థితి ఉంది అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అధికంగా నిర్వహించాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఇఓ జె వెంకటరావు, సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరాం, మిల్లెట్స్ రాంబాబు, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ప్రకృతి రైతులు శ్రీనాథ్ , విశ్రాంత ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానంగా ఈ పండుగ లో మహేష్ అనే రైతు కాంక్రీజ్, థార్ పార్కర్, పుంగనూరు, సాహీవాలీ, రాఠీ సంతతి కి చెందిన ఆవులు ప్రదర్శించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ, పిఠాపురం నుంచి వచ్చిన బాలు, ధాన్యం కంకులతో కుచ్చులు తయారీ శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే తాటాకు చాపలు అల్లడం, మట్టి తో కుండలు ఊనడం, వెదురు బుట్టలు అల్లడం, కొబ్బరి ఆకులతో బొమ్మలు తయారు చేయడం, తాటాకు మట్ట తో మంచం నేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు వర్మ నేతృత్వంలో డైరీ ఆవిష్కరణ చేశారు.



## జీవీఎంసీ 58వ వార్డులో ఏడీసీ ఆకస్మిక తనిఖీ


పారిశుధ్య పనులపై సంతృప్తి... కార్మికులకు ప్రశంసలు





**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 01 :**మహావిశాఖ నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య శాఖ అదనపు కమిషనర్ నల్లనయ్య బుధవారం 58వ వార్డులో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్, కోడిపందా ల దిబ్బ, శ్రీహరిపురం ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య పనులను సమీక్షించారు.పర్యటనలో భాగంగా సులాభ్ కాంప్లెక్స్‌లు, ప్రధాన రహదా రులు, కాలువలు (డ్రెయిన్లు) పరిశీలించిన అదనపు కమిషనర్, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులు సమర్థవం తంగా విధులు నిర్వహిస్తున్నారని అభినందిం చారు.ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ వార్డును మరింత శుభ్రంగా, సుందరంగా తీర్చిది ద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యం లేకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఇన్‌ఛార్జ్ ఎఎంహె చ్ఓ కృష్ణంరాజు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్, సచివాలయ సెక్రటరీలు తదిత రులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంమ



**కూర్మాన పాలెం : పెన్ పవర్ , ఏప్రిల్01:**జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి వడ్లపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా పెన్షన్ లబ్ధిదారుల ఇంటికే వెళ్లి నేరుగా అందిస్తున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, డీవీ అప్పారావు, ప్రగడ దానయ్య, పావాడ రమణమూర్తి, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ , జాన్ రమేష్ భాగ్య లక్ష్మి,కళ్యాణ్ చెక్రవర్తి, గండేపల్లి రాము,సచివాలయం సిబ్బంది పవన్ కుమార్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని ఆమోదం

**వైసీపీపై టీడీపీ నేత పట్టాభి తీవ్ర విమర్శలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 01 :**రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని విశాఖ జిల్లా టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం మాట్లాడుతూ, ఈ పరిణామం ధర్మం గెలిచినట్టేనని పేర్కొన్నారు.బుధవారం పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత లభిం చడం రాష్ట్రానికి శుభ పరిణామమని ఆయన అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిపాదిం చిన మూడు రాజధానుల విధానం రాష్ట్రానికి అనిశ్చితి తీసుకువచ్చిందని విమర్శించారు. రాష్ట్ర విభజనకు దాదాపు 12 సంవత్సరాలు గడిచినా ఒకే రాజధాని లేకపోవడం వల్ల అభి వృద్ధి దెబ్బతిందని పేర్కొన్నారు.కూటమి ప్రభు త్వం అమరావతిని రాజధానిగా స్థిరపరచడం లో కీలక చర్యలు తీసుకుని అసెంబ్లీలో తీర్మా నం ఆమోదించి కేంద్రానికి పంపిందని, దానికి పార్లమెంట్ ఆమోదం లభించడం సంతోషకర మని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై విమర్శలు గుప్పించిన ఆయన, మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించారని ఆరోపించారు. వివిధ వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్ర యత్నం చేశారని అన్నారు.అమరావతి ప్రాంత రైతులు, కాంట్రాక్టర్లు, అధికారులు, నాయకులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితులు మారుతు న్నాయని, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## 150 మిలియన్ టన్నుల సరుకు రవాణా

* వాల్తేర్ రైల్వే డివిజన్ చరిత్రాత్మక ఘనత



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 01 :**2025-26 ఆర్థిక సంవత్సరంలో 150 మిలియన్ టన్నుల సరుకు రవాణా సాధించి వాల్తేర్ రైల్వే డివిజన్ చరిత్ర సృష్టించినట్లు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా తెలిపారు. బుధవారం విశాఖపట్నంలోని దొండపర్తి డిఆర్‌ఎం కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.వాల్తేర్ డివి జన్ ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేసిందని, భారతీయ రైల్వేలో 'బ్లూ చిప్ డివిజన్'గా ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 85.09 మిలియన్ టన్నుల లో డింగ్ నమోదు కాగా, ప్రయాణికుల సంఖ్య 334 లక్షలకు చేరుకుందని తెలిపారు.ప్రయాణికుల సౌకర్యాల పరంగా కూడా కీలక చర్యలు చేపట్టి నట్లు వెల్లడించిన ఆయన, డివిజన్‌లోని 23 రైల్వే స్టేషన్లను దివ్యాంగులకు అనుకూలంగా మార్చినట్లు చెప్పారు. త్వరలోనే ఏఐ ఆధారిత పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు.టికెట్ చెకింగ్ ద్వారా వచ్చే ఆదా యం గత ఏడాదితో పోల్చితే పెరిగిందని, ప్రయా ణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రైల్వే స్టేషన్లలో మెడికల్ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకు రానున్నట్లు చెప్పారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పనులు వేగంగా కొనసాగుతున్నాయని, విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. భద్రతా పరంగా ప్ర త్యేక చర్యలు తీసుకుంటూ, పనుల పర్యవే క్షణకు డ్రోన్లను వినియోగిస్తున్నామని వివరిం చారు.

మామిడి సీజన్ దృష్ట్యా ఎగుమతులకు అవసర మైన సదుపాయాలు కల్పిస్తున్నామని, అందరి సహకారంతో వాల్తేర్ డివిజన్ లాభాల బాటలో ముందుకు సాగుతోందని లలిత్ బోహ్రా ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో రైల్వే అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షపాత ప్రభుత్వం... కూటమి ప్రభుత్వం.

* అరకు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షురాలు జ్ఞానేశ్వరి.





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 1.**కూటమి ప్రభుత్వం నిరుపేదల పక్షపాత ప్రభుత్వమని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు.

బుధవారం ఆమె స్థానిక ముత్యాలమ్మ వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని సమయాల్లో పేదల పక్షాన నిలబడుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తారీఖున పంపిణీ చేస్తుందన్నారు. ఒకవేళ ముందు రోజు సెలవు వచ్చినట్లయితే ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసే ఘనత కూటమి ప్రభుత్వాన్ని అన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. సామాజిక పెన్షన్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. సచివాలయ వార్డ్ సిబ్బంది నేరుగా ఇంటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లను అందించడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ లో ఏమైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా అనేక పేద కుటుంబాలలో ఆనందం కనిపిస్తుందని, నెలవారి ఖర్చులకు గాను ఈ నగదు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పింఛన్ ద్వారా తీసుకున్న నగదును సక్రమంగా కుటుంబ అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ గాంధీ పడాల, 135వ. బూత్ కన్వీనర్ ముత్యం చినబాబు, 142వ. బూత్ కన్వీనర్ మర్రి మంగులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మల్లికార్జున, తోకచిలుక గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతి నెలా తూచ తప్పకుండా 1వ తేదీన ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. నిర్ణీత తేదీన పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఏ. సతీష్, బీజేపీ జిల్లా యువ మోర్చా కార్యదర్శి లకే ప్రసాద్, పేసా సెక్రటరీ జె. బాబురావు తదితరులు పాల్గొన్నారు.


## సీ ప్లేన్ గ్రామసభ విజయవంతం చేయాలి



తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు

**గూడెం కొత్త వీధి, ఏప్రిల్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఒడిశా సరిహద్దులోని సీలేరు గుంటవాడ రిజర్వాయర్ వద్ద ప్రతిపాదిత సీ ప్లేన్ ప్రాజెక్టుకు సంబంధించి నిర్వహించనున్న గ్రామసభను విజయవంతం చేయాలని మండల తహసీల్దార్ అన్నాజీ రావు పిలుపునిచ్చారు. గురువారం ఐటిడిఏ పీవో సమక్షంలో గ్రామసభ నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం తహసీల్దార్ బృందం మారెమ్మ తల్లి ఆలయం ఎదురుగా ఉన్న ఘాట్ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్జోకు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఏపీ జెన్‌కో కళ్యాణమండపంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ప్రాజెక్టు అమలు అయితే అల్లూరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడమే కాకుండా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు.

## జోలపుట్టు సరస్సు వద్ద వాటర్ ఎరోడ్రోమ్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ






* అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ.
* ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 01.**అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు గ్రామంలో గల సరస్సు వద్ద ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ఫోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు వాటర్ ఏరో డ్రోమ్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణను బుధవారం నిర్వహించారు. వాటర్ ఎరోడ్రోమ్ అభివృద్ధికి సుమారు 16.45 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టులో ఉపయోగించడానికి ప్రతిపాదించబడిన సి ప్లేన్ 19 మంది ప్రయాణకుల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. బుధవారం జోలపుట్టులో జరిగిన ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ.. జోలపుటు రిజర్వార్ వద్ద వాటర్ ఎరోడ్రోమ్ ప్రాజెక్ట్ నిర్మించడం హర్షించదగినవే అయినప్పటికీ స్థానికులకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.1955 సంవత్సరాల కాలంలో జోలపుట్టు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు స్థానికంగా ఉన్నటువంటి గ్రామాల ప్రజలకు ఎటువంటి ఉపాధి కల్పించక, ఉన్న గ్రామాల నుంచి వారిని వేరే ప్రాంతాలకు తరలించారని అన్నారు. ఇప్పటికి వారు భూములు కోల్పోయి ఎటువంటి లబ్ధిలేక అన్యాయానికి గురి అయ్యారు అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల, ప్రజా ప్రతినిధుల యొక్క అభిప్రాయ ప్రకారమే లోబడి ప్రభుత్వం ముందుకు వెళ్ళలన్నారు. వాటర్ ఎరోడ్రోమ్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల అనేకమందికి ఉపాధి కలుగుతుందన్నారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా అరకు, తారాబు, బొర్రాగుహాలు, లంబసింగి, దుడుమ టూరిజం ప్రాంతాలకు అనుసంధానం చేయటం హర్షిస్తున్నామన్నారు. అయితే గిరిజన ప్రాంతంలో ఉన్న జీవన విధానాన్ని లోబడి మాత్రమే ముందుకు వెళ్లాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన టూరిస్టుల అసౌకర్యవంతమైన కార్యకలాపాలు, వారి కల్చర్ ఇందులో చూపిస్తే ఎట్టి పరిస్థితులు ఒప్పుకోము అన్నారు. ప్లాస్టిక్ ని నిషేధిస్తూ ప్రాజెక్టును ముందుకు కొనసాగిస్తామని డిపార్ట్మెంట్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మచ్కండ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినప్పటికీ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. లబ్బూరు ఏకలవ్య పాఠశాల నిర్మాణం, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాలలో భూదాతలకు, స్థానికులకు ఎటువంటి అవకాశాలు లేకుండా పోయిందన్నారు. తదనంతరం అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ మీడియాతో మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్న మన్నారు. ముంచంగిపుట్టు, పెద్దబయలు మండలాలలో టూరిజం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. జోలపుట్ సరస్సు వద్ద వాటర్ ఎరోడ్రోమ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 80శాతం ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకే కేటాయించాలని, ప్రకృతికి హాని కలగకుండా, కల్చర్ పాడవకుండా ఉండాలని ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లాడి అయినట్లు జాయింట్ కలెక్టర్ అన్నారు. ప్రాజెక్ట్ పరిధిలో ప్లాస్టిక్ నిషేధిత చర్యలు తీసుకుంటామని, ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగానే ముందుకు వెళతామని అన్నారు. అదేవిధంగా ముంచంగిపుట్టు మండలంలో గల పోతురాజుపుట్టులో ఎకో టూరిజం అభివృద్ధి భూసేకరణపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు భూ సేకరణ పై పూర్తి విచారణ చేపట్టి ముందుకు వెళ్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా యువతకు నైపుణ్యం మీద శిక్షణ ఇచ్చి వాటర్ ఎరోడ్రోమ్ ప్రాజెక్టులో సుమారు 40 మందికి ఎంప్లాయిమెంట్ కల్పిస్తామనీ టూరిజం డిపార్ట్మెంట్ డివి ఎం మరియు ఆర్ డి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ ఈ ఈ సరిత, ఏపీ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ ఇన్ ఫస్ట్ స్ట్రక్చర్ జాయింట్ మేనేజర్ శ్రీకాంత్, మండల ఎంపీడీవో కే ధర్మారావు, తహసిల్దార్ భాస్కర రావు, ఆర్ఐ భాస్కరరావు, స్థానిక సర్పంచ్,ఎంపిటిసిలు దొర నీలకంఠం, కమల, స్థానిక నాయకులు ఏ జగబంధు, సులేమాన్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ, పోలీస్ శాఖ, ఏపీ జెన్కో , వివిధ శాఖల అధికారులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంబిల్లి లో సౌర దీపాల వెలుగు -- రోడ్డు భద్రతకు కొత్త దిశ



అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 1 : రోడ్డు ప్రమాదాల నివారణకు అనకాపల్లి జిల్లా పోలీసులు వినూత్న చర్యలు చేపడుతున్నారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు రాంబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 25 సౌర వీధి దీపాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం, వెంకటాపురం జంక్షన్ నుండి నాబ్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై అమలు చేయబడింది. చీకటిగా ఉండే మలుపులు, ప్రమాదకర జంక్షన్ల వద్ద ఈ దీపాలు వెలుగుని నింపడంతో ప్రయాణికులకు స్పష్టమైన దృశ్యం లభించనుంది. ఈ ప్రాజెక్టును సెయింట్ - గోబైన్ సంస్థ తమ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద చేపట్టి, దీపాలను సమకూర్చింది. సంస్థ ప్రతినిధులు శివ కుమార్ మురుగేషన్ (ప్లాంట్ హెడ్), శివ ప్రసాద్ (హెచ్ఆర్ మేనేజర్) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాంబిల్లి ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు పర్యవేక్షణలో ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేయబడింది. పోలీస్ అధికారులు మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ రక్షణే మా మొదటి ప్రాధాన్యత. చీకటి ప్రాంతాల్లో వెలుతురు పెంచడం ద్వారా రాత్రి ప్రయాణాలను మరింత సురక్షితం చేస్తున్నాం" అని తెలిపారు.


స్థానిక ప్రజలు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, పోలీస్ శాఖతో పాటు సహకరించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా భద్రతా కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు వెల్లడించారు. రాంబిల్లి పరిధిలో 25 సౌర వీధి దీపాల ఏర్పాటు ప్రమాదకర ప్రాంతాల్లో వెలుతురు పెంపు సిఎస్ఆర్ కింద సెయింట్ - గోబైన్ సహకారం రాత్రి ప్రయాణికుల భద్రతకు తోడ్పాటుగా ఉంటుంది.

## పాలకవర్గ సభ్యులకు సన్మానం



**హుకుంపేట,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని హుకుంపేట పంచాయతీలో సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ, ఏప్రిల్ 2తో సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీ అభివృద్ధికి తనతో కలిసి కృషి చేసిన సభ్యులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలంలో తనకు సహకరించిన పంచాయతీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పదవులతో సంబంధం లేకుండా భవిష్యత్తులో కూడా పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. సర్పంచ్ పూర్ణిమకు రానున్న రోజుల్లో ఉన్నత రాజకీయ పదవులు రావాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రామ్‌నాయుడు, కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు నాగబాబు, వెంకట్, లక్ష్మణ్, అన్నపూర్ణ, గంగ, నూకరాజు, భాస్కర్, మచ్చమ్మ, వైస్ సర్పంచ్ కోడిదాస్ గోవింద్‌రావు, ఎంపీటీసీ కొమ్మ రమ, పేసా కమిటీ సభ్యులు రామకృష్ణ, గణేష్, వీర్రాజు, మండల అధ్యక్షుడు అనిల్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 1:** మండలంలోని దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మల్లికార్జున, తోకచిలుక గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతి నెలా తూచ తప్పకుండా 1వ తేదీన ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. నిర్ణీత తేదీన పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఏ. సతీష్, బీజేపీ జిల్లా యువ మోర్చా కార్యదర్శి లకే ప్రసాద్, పేసా సెక్రటరీ జె. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com